**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08-01-2018.**

# <u>మానభంగం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013వ సంవత్సరంలో **క్రైం.నెం.394/2013 సెక్షన్ 376, 506 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణలంక పోలీస్ కాలనీకి చెందిన కాకర్ల రామంజనేయులు (52) కు ఈ రోజు అనగా ది.08.01.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.3,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, పెనమలూరు మండలం కానూరుకు చెందిన ఒక మహిళను తన తండ్రి స్నేహితుడుఅయిన కాకర్ల రామాంజనేయులు ఇంటికి వస్తూ ఉండేవాడు మరియు వారి కుటుంబంతో చనువుగా ఉండేవాడు అదే క్రమంతో ఫిర్యాది ఇంటిలో వంటరిగా పడుకున్న సమయంలో ఫిర్యాదిని పాడు చేయగా ఆవిషయాన్ని ఎవరికైనా చెపితే నీ కుటుంబాన్ని నాశనం చేస్తానని బెదిరించినట్లు తరువాత ఫిర్యాదికి వివాహంకాగా తన భర్తను చంపేస్తానని బట్టలు ఊడతీసి, చెట్టు కొమ్మలు కట్టి రోడ్డు మీద కొట్టుకుంటా తీసుకువెళ్ళతానని, ఫిర్యాదిని అల్లరి చేస్తునట్లు ఇచ్చిన ఫిర్యాదిమేరకు పెనమలూరు ఇన్‌స్పెక్టర్ శ్రీ ధర్మేంద్ర గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణలంక పోలీస్ కాలనీకి చెందిన కాకర్ల రామంజనేయులు (52) పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 8 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు ఈ రోజు అనగా ది.08.01.2018న నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.3,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---